
తుర్కపల్లి : వాసాలమర్రిలో బతుకమ్మను ఎత్తుకున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి


వాసాలమర్రిలో గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ప్రసంగం వింటున్న గ్రామస్తులు

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవు

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి
- తుర్కపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం
- బతుకమ్మలతో ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

తుర్కపల్లి, నవంబర్ 5 : కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి ఆ పార్టీకి ఓటేస్తే కరెంటు కష్టాలు తప్పవని ప్రభుత్వ విప్, ఆలేరు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వాసాలమర్రి, రాంశెట్టిపల్లి, కొండాపురం, శ్రీనివాసపురం, గోపాలపురం, నాగాయపల్లితండా, నాగాయపల్లి, చిన్నలక్ష్మాపురం, కేవులాతండా, పొట్టిమర్రితండా, మాదాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఆమెకు మహిళలు బతుకమ్మలతో ఘనస్వాగతం పలికారు. మహిళలతో కలిసి ప్రభుత్వ విప్ బతుకమ్మ ఆడారు. బీఆర్‌ఎస్‌వీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీకి ఓటు వేస్తే తెలంగాణ చీకటి రాజ్యం అవుతుందని పేర్కొన్నారు. గత పాలకుల పాలనలో ఏడారిగా ఉన్న ఈ ప్రాంతాన్ని బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కొండ పోచమ్మ రిజర్వాయర్ నుంచి కాల్వల ద్వారా కాళేశ్వరం జలాలు తీసుకొచ్చి చెరువులు, కుంటలు నింపినట్లు తెలిపారు. వ్యవసాయానికి 3 గంటల కరెంటు చాలని, రైతులు రైతు బంధు తీసుకునే బిచ్చగాళ్లు అని రేవంత్‌రెడ్డి అహంకారపూరిత మాటలు మాట్లాడుతున్నాడని, అలాగే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి ఎత్తివేస్తామని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారని, ఇలాంటివారు మనకు అవసరమా? అని ప్రశ్నించారు. ప్రజల ఆశీర్వాదంతో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తాను 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలంతా తనను మరోసారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌సీ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ ధనావత్ బీకూనాయక్, ఎంపీపీ భూక్యా సుశీలారవీందర్, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నర్సింహారెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ తేజస్వీనిఖిల్, అధికార ప్రతినిధి శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు పోగుల ఆంజనేయులు, నామసాని సత్యనారాయణ, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పలుగుల నవీన్‌కుమార్, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, బీఆర్‌ఎస్‌వీ నియోజకవర్గ అధ్యక్షుడు ర్యాకల రమేశ్ యాదవ్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

మోటకొండూర్ : సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు చామల ఉదయ్‌చందర్‌రెడ్డి, అక్షయ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కాటేపల్లిలో సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు మంత్రి రాజుతో కలిసి ఇంటింటికీ బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలేరును అభివృద్ధి పథంలో నడిపిస్తున్న గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి వైపే ప్రజలంతా ఉన్నట్లు తెలిపారు. మరింత అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తున్న సీఎం కేసీఆర్, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కానుగంటి కొమురయ్య, నాయకులు సోములు, సాయి, శ్రీకాంత్, శ్రీనివాస్, మల్లేశ్, ఉమారెడ్డి పాల్గొన్నారు.

## జోరుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

మోటకొండూర్ : ఆలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపు కోసం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ శ్రేణులు ఆదివారం జోరుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, మండల కో ఆప్షన్ సభ్యుడు బురాన్, మాజీ సెక్రటరీ జనరల్ సిరబోయిన నర్సింహులుయాదవ్, మాజీ ఉప సర్పంచ్ బొట్ల నర్సింహ, నాయకులు వెంకటేష్, ఎలేందర్, జహంగీర్, పాండు, మధు, మహేశ్, ప్రశాంత్, విజయ్‌చందర్, లక్ష్మీనారాయణ, యాదయ్య, గంగాధర్, బాలకృష్ణ, నర్సింహ పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : మండల వ్యాప్తంగా ఆలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపు కోరుతూ.. బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

గుండాల : మండల వ్యాప్తంగా బీఆర్‌ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తుర్కలశాపురం సర్పంచ్ భిక్షమయ్య, ఉప సర్పంచులు గణేశ్, యాదయ్య, మల్లేశ్, నాయకులు ఓడపల్లి వెంకన్న, మజ్జిగ సాయి, మాధవరెడ్డి, మాటూరి కాశయ్య, స్వామి పాల్గొన్నారు.


మోటకొండూరు : కాటేపల్లిలో బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తున్న పార్టీ రాష్ట్ర నాయకుడు ఉదయ్‌చందర్‌రెడ్డి


మోటకొండూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

## ఆలేరులో బీఆర్ఎస్ విజయం ఖాయం

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

రాజాపేట : ఆలేరు గడ్డపై గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి మూడోసారి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్యాడర్ లేని కొంత మంది నాయకులు బీఆర్‌ఎస్‌ను వీడినంత మాత్రాన పార్టీకి ఎలాంటి నష్టం లేదన్నారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి తనకు మండల బాధ్యతలు అప్పగించడంతో పార్టీకి పూర్వ వైభవంతోపాటు నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొందని పేర్కొన్నారు. గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపు కోసం సైనికుల్లా పని చేసేందుకు ముందుకు వస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ జెల్ల భిక్షపతిగౌడ్, రజక సంఘం నాయకుడు సట్టు తిరుమలేశ్, నాయకులు శ్రీనివాస్, జశ్వంత్, కృష్ణ, సిద్ధులు, రామచంద్రారెడ్డి, నర్సిరెడ్డి, లింగం, కోటయ్య, స్వామి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మదర్ డెయిరీ డైరెక్టర్ సోమిరెడ్డి

## ప్రభుత్వ విప్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- మదర్ డెయిరీ డైరెక్టర్ దొంతిరి సోమిరెడ్డి

ఆలేరు రూరల్, నవంబర్ 5 : బీఆర్‌ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని మదర్ డెయిరీ డైరెక్టర్ దొంతిరి సోమిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కొలనుపాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అభివృద్ధి జరుగాలన్నా, సంక్షేమం కొనసాగాలన్నా బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేసి ఆదరించాలన్నారు. నియోజకవర్గాన్ని గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్ని విధాలా అభివృద్ధి చేశారని, ఇంకా అభివృద్ధి జరుగాలంటే సునీతామహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు జంగస్వామి, బైరి కాలేందర్, మిట్టపల్లి వీరస్వామి, బాశెట్టి రాజు, దూసరి గణేశ్, ఉప్పాల మహేశ్, జహంగీర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కండువాలతో తాళ్ల తయారీ


కాంగ్రెస్ కండువాలతో తయారు చేసిన తాళ్లు

రాజాపేట, నవంబర్ 5 : మండలంలోని జాల గ్రామానికి చెందిన ముదిరాజులు ఇటీవల ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో ఆ పార్టీలో చేరారు. నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మగుడికి సహకరిస్తానని ఎరచూపి పార్టీలో చేర్చుకుని మాట తప్పారు. దాంతో ముదిరాజులంతా ఆగ్రహంతో తమకు కప్పిన కండువాలతో పశువులకు ఉపయోగించే తాళ్లు, తలుగులు అల్లి నిరసన తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED BDS DOCTORS**
కోదాడ, హుజూర్‌నగర్, జగ్గయ్యపేటలోని ప్రఖ్యాత డెంటల్ హాస్పిటల్‌లో పనిచేయుటకు BDS డాక్టర్స్ కావలెను. ఆకర్షణీయమైన శాలరీ ఇవ్వబడును. వివరాలకు సంప్ర॥9966108455 & 9160782031.
NLG-

**PLOT FOR SALE**
★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

**WANTED**
★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**WANTED**
★రక్షణ సెక్యూరిటీ ఫోర్స్ నల్గొండలో షాపింగ్ మాల్స్ కొరకు పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ మరియు సెక్యూరిటీ సిబ్బంది మరియు వాలెట్ పార్కింగ్ డ్రైవర్ అర్జెంటుగా కావలెను. 12 గంటల Duty. సంప్ర: 8500199996, 9866949219
NT-320232

**WANTED**
★*హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం॥లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.
NT-320244-All

**PLOT FOR SALE**
★DTCP & RERA అప్రూవ్డ్ భువనగిరి-నల్గొండ హైవేకు ఆనుకొని RRR & న్యూ స్టేట్ హైవేకు అతి దగ్గరలో కమర్షియల్, రెసిడెన్షియల్ ప్లాట్లు కలవు. 9010054236.
NT-320730

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |